క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరికలు



భువనగిరిరూరల్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి : పట్టణానికి చెందిన పలువురు యువకులు బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, రాజు,జహంగీర్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కొలుపుల అమరేందర్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, సిలివేరు యేసు, నీల ఓం ప్రకాష్ గౌడ్, జడల యషిల్ గౌడ్. సిలివేరు మధు, సిలివేరు సందీప్ పాల్గొన్నారు.

ఆర్మీలో పని చేయడం బాధ్యతగా భావించాలి

భువనగిరి రూరల్ : ఆర్మీలో పనిచేయడం బాధ్యతగా భావించాలి ఏసీపీ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. భువనగిరి మండలం అనంతారంలో వాత్సల్య డిఫెన్స్ అకాడమీ కాలేజీ గ్రౌండ్‌లో ఆర్మీ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయనేయులుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు రావడం కష్టంగా ఉందన్నారు. ఆర్మీలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ దరిపల్లి నవీన్‌కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



మాట్లాడుతున్న సిర్పంగి స్వామి

వలిగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్, కవిడే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

అడ్డగూడూరు : బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. చిర్రగూడూరు, కోటమర్తి చౌల్లరామారం గ్రామాల బీఆర్ఎస్ బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పాశం విష్ణువర్ధన్, పరమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌కుమార్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

మోత్కూరు : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గాదరి కిశోర్‌కుమార్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని పొడిచేడు, ముశిపట్ల గ్రామాల్లో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ శాఖల అధ్యక్షులు బి.సైదులు, ఎస్.మత్స్యగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, కాసోజు శంకరమ్మ, పేలపూడి సత్యనారాయణ, దయాకర్‌రెడ్డి, కొండా సోంమల్లు, దాసరి తిరుమలేష్, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మల్లం అనిత పాల్గొన్నారు.

మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే

మోటకొండూర్: ఎవరెన్ని కుట్రలు చేసిన రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అని ఆ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల సుధీర్, వెంకటేష్, బురాన్, మధు, మహేష్, మధు, కృష్ణ, భిక్షపతి, నరేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడువంటేరు సురేష్ రెడ్డి, సర్పంచ్ వంటేరు సువర్ణ, ఉపసర్పంచ్ వాకిటి అమృత కృష్ణ, సొప్పరి మధు, బాల సిద్దులు పాల్గొన్నారు.

కళాశాలల్లో బతుకమ్మ వేడుకలు



చౌటుప్పల్ : గాయత్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



మోత్కూరు : బతుకమ్మలతో ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సింగనబోయిన మల్లేశం, ప్రిన్సిపల్ నిలుగొండ వెంకటరాజు, వైస్ ప్రిన్సిపల్ గోద సంపత్‌కుమార్, అధ్యాపకులు గాజుల వెంకటేశం, బండి మల్లేష్, ప్రకాష్, డానియల్, మధు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాపిరెడ్డి, అధ్యాపకులు సుచిత్ర, శృతి, సుమలత, సుమన్, భవాని పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభా జస్టిస్ ప్రారంభించారు. విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నరసింహారెడ్డి, లెక్చరర్లు ఎం.పరశురాములు, సీహెచ్.అంజయ్య, వెంకట్‌రెడ్డి, విజయలక్ష్మి, సీహెచ్ లింగస్వామి, కె.శ్యామ్, నర్సిరెడ్డి, హరికృష్ణ, సుజాత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రీ విద్యాసంస్థలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగు రంగుల పూలను పేర్చి బతుకమ్మ ఆడుతూ అలరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బీమిడి సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ చెన్నగోని ఆంజనేయులు, ఆదినారాయణ, అధ్యాపకులు అనంతచారి, హరికిషన్, సంతోష్, శ్రీను, తిరుమలేష్, జ్యోతి, అనూష, సంధ్య, దయాకర్, శేఖర్, సుధాకర్, కార్తీక్, పరుశురాం, గోపాల్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్, అధ్యాపకులు విక్రమ్ బాబు, సోమశేఖర్, సుందర్, వెంకటాచారి, మురళి, విజయ్, ప్రభాకర్, స్వప్న, మృదుల, విశాలాక్షి పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలలో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. వేడుకల్లో ప్రిన్సిపాల్ బుంగ సంజీవ మహిళాఅధ్యాపకులు విజయలక్ష్మి, నిర్మల, రాజేశ్వరి, కవిత, కరుణ, నాగమణి, ఉమారాణి, సత్యవతి పలువురు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, మాధవి పాల్గొన్నారు.



వలిగొండ : బతుకమ్మలతో విద్యార్థినులు, కళాశాల అధ్యాపకులు



సంస్థాన్ నారాయణపురం: బతుకమ్మలతో విద్యార్థినులు, అధ్యాపకులు



రామన్నపేట : బతుకమ్మలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు

ఆలేరును మరింత అభివృద్ధి చేస్తా

● ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

ఆత్మకూరు(ఎం): మరోసారి తనను గెలిపిస్తే ఆలేరును మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి ఎక్కడ చేశారో చెప్పాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాతనే ప్రతి గ్రామం అభివృద్ధిద్ధి చెందిందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులు, కమ్యూనిటీ హాళ్లను, కల్వర్టును, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులను, కంపోస్టు షెడ్ నిర్మాణాలను, బిక్కేరు వాగులో చెక్ డ్యామ్‌లను నిర్మించామన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేసిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజలు మూడోసారి ఆశీర్వదించి అవకాశం ఇస్తే రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవంతో ఆలేరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. బూడిద భిక్షమయ్య గౌడ్‌కు ఎంపీగా టికెట్ ఇస్తే అందరం కష్టపడి గెలుపించుకోవాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను గ్రామాలకు రాకుండా అడ్డుకోవాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి గొంగిడి సునీతను గెలిపించుకోవాలన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లగ్గాని రమేష్ గౌడ్, ఆత్మకూరు(ఎం) ఎంపీటీసీ యాస కవిత, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్, జిల్లా నాయకులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, కోరె భిక్షపతి, కాంబోజు భాను, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, సర్పంచ్‌లు సామ తిరుమలరెడ్డి, కోల సత్తయ్య, బూడిద రాములు గౌడ్, కాలె మల్లేశం, అరుణ, నాతి రాజు, అజీమోద్దీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



ప్రజా చైతన్యయాత్రలో అభివాదం చేస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల్ల కృష్ణా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలమల్ల కృష్ణారెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర బుధవారం ఎర్రగుంట, దేవిరెడ్డి బంగ్లా, సంస్థాన్ నారాయణపురం గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, బాలకృష్ణ, ప్రజ్ఞానాయక్, జక్కిడి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



మోటకొండూర్ : సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

మోటకొండూర్: కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం డీసీసీ అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు ఝిల్లంల సంజీవరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో భూమండ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బాల్ధ రామకృష్ణ, భూమండ్ల నరేందర్, బాల్ధ సిద్దులు, లోడె మల్లేష్, వంగాల స్వామి, వడ్డెబోయిన శ్రీనివాస్, గంజి మహేష్, దయ్యాల పాండు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల మదార్ గౌడ్, నెమ్మాణి సుబ్రమణ్యం, వంగపల్లి మహేందర్, అనంతుల నవీన్‌రెడ్డి, కానుగు బాలరాజుగౌడ్, ఓయూ నాయకులు కంకల ఎలేందర్, వంగాల మల్లేష్‌గౌడ్, కొల్లూరి నాగరాజు, పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలను వివరించాలి

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రతి గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత బూత్ స్థాయి నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ఉందని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం పట్టణంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు సలీంతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన పలువురు బుధవారం బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రామిడి జంగారెడ్డి, బోగ వెంకటేష్, శ్రావణ్, ప్రసాద్ రెడ్డి, పర్రె యాదగిరి, శానూర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ది ప్రజారంజక పాలన



యాదగిరిగుట్ట : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: సీఎం కేసీఆర్‌ది ప్రజారంజక పాలన అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం మండలంలోని ధర్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొమ్ము శ్రీను, దాసి సిద్దులు, కొమ్ము కరుణాకర్, రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గోనె స్వామి, గోనె అశోక్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో విద్యార్థి విభాగం నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామశాఖ అధ్యక్షులు నాగపురి కిషన్, సర్పంచ్ కొమ్ము సరిత శేఖర్, స్వర్గం నరహరి, బెదరబోయిన రవి, జంగిటి అడివయ్య, జోగు అయిలయ్య, మొగ్గం మల్లయ్య, జెల్లా బిక్షపతి, గుంటి మధుసూదన్‌రెడ్డి, ర్యాకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు

ఆలేరురూరల్ : కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు వద్ద బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆలేరు నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసకవచ్చాడో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని సవాల్ విసిరారు. గొంగిడి సునీతను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మున్సిల్ చైర్మన్ శంరయ్య, వైస్ చైర్మన్ మాధవివెంకటేష్, కౌన్సిలర్లు బేతిరాములు, నర్సింహులు, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేషం, జంపాల దశరథ, నర్సింహులు, శంకర్, పత్తి వెంకటేష్, సంపత్, బాలస్వామి, పంతం కృష్ణ, పూల శ్రవణ్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రాంకొండల్

బీబీనగర్: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన ఆలేటి రాంకొండల్‌ను నియమిస్తూ బుధవారం రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేనా రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంకొండల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించా వివరించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలను ప్రజలలోకి తీసుకెళ్ళాలన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం రామన్నపేటలో నిర్వహించిన కాంగ్రెస్ పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మంచిరాజు శరత్‌చందర్, జినుకల ప్రభాకర్, సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎండీ రెహాన్, జెల్ల వెంకటేశం, వనం చంద్రశేఖర్, మిర్యాల మల్లేశం ఎండీ జమీరొద్దీన్, ఆకవరపు మధుబాబు, రోజాలింగం, వనం నర్సింహ, భాస్కర్, గోదాసు సుగ్రీవులు, బట్టె కృష్ణమూర్తి, ఎండీ జానీ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దుర్గాదేవి నవరాత్రోత్సవాలు



చౌటుప్పల్ : అన్నదానం చేస్తున్న డాక్టర్ ప్రియాంక సుధీర్ దంపతులు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, కుంకుమార్చనలు ని ర్వహించారు. బీబీనగర్ మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద భారతీ సిమెంట్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిమెంట్ మేనేజర్ సతీష్ రాజు, సేల్స్ మేనేజర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : పూజలు చేస్తున్న భక్తులు, నాయకులు



భూదాన్‌పోచంపల్లిలో..

స్వర్ణకారులను ఇబ్బందులకు గురిచేయొద్దు



మాట్లాడుతున్న బాలాచారి

భువనగిరి : ఎన్నికల కోడ్ నేపథ్యంలో తనిఖీల పేరుతో స్వర్ణకారులను ఇబ్బందులకు గురిచేయొద్దని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలాచారి అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన జిల్లా స్వర్ణకార కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో స్వర్ణకారులు నగదుతో పాటు బంగారం తీసుకుని మార్కెట్‌కు వెళ్లి రావడం జరుగుతుంటుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వల్ల పోలీసులతో ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఎన్నికల కోడ్ నుంచి స్వర్ణకార వ్యాపారులకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరచారి, ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్‌కుమార్, కోశాధికారి తంగళ్లపల్లి గిరిధరచారి, కీసరి శ్రీకాంత్, కోల్లోజు రఘు, సత్యనారాయణ, శ్రీనివాసచారి సిద్దిరాజు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శివకుమార్

మోత్కూరు : స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మున్సిపల్ కేంద్రానికి చెందిన కొల్లోజు శివకుమార్‌ను ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన జిల్లా స్వర్ణకార సంఘం కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలాచారి నియామక పత్రం అందజేశారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



రామన్నపేట : రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల బ్యాగులు తనిఖీ చేస్తున్న పోలీసులు



గుండాల : తనిఖీలు చేస్తున్న ఎస్ఐ యాకన్న

రామన్నపేట : ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. బుధవారం సీఐ చింతా మోతీరాం, ఎస్ఐ ఎం.లక్ష్మయ్య ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకుల బ్యాగులను పరిశీలించారు. సాయంత్రం స్థానిక చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను, ఆర్టీసీ బస్సులను ఆపి తనిఖీలు నిర్వహించారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే నగదుకు సంబంధించిన ఆధారాలను వెంట ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. ఆయన వెంట పలువురు పోలీసు సిబ్బంది ఉన్నారు.

గుండాల : మండలంలోని పాచిల్ల, మోత్కూరు రోడ్డుపై పోలీసుల బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. సిద్దిపేట జిల్లా తేర్యాల మండలం ముత్యాల గ్రామానికి చెందిన ఎనిశెట్టి అమరనాథ్ రూ.59500, జనగామ జిల్లాకు చెందిన మంచెన హరికృష్ణ రూ.50,500, లింగాల ఘణపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన ఆదునూరి అబ్బసాయిలు రూ.51 వేలు, భూక్యా తులసిరామ్ రూ.55 వేలను ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తుండడంతో పట్టుకుని సీజ్ చేశామని ఎస్ఐ యాకన్న తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద ఫర్వీన్‌బేగం కుమార్తె వివాహానికి రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రూ. 25వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ.ఖయ్యూం, నల్ల నర్సింహ, అబ్బాసిభేగం, ఎండీ.వసీం తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

రాజాపేట : బీఆర్ఎస్ గ్రామ ఇన్‌చార్జ్‌లకు మంగళవారం ఆ పార్టీ సీనియర్ నాయకుడు అర్కాల గాల్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు సంతోష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండం రాజులు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, డొంకెన మహేందర్ గౌడ్, బోగ రాజు, బత్తెం కనకరాజు, కొమ్మగాని రాజు, నవీన్, సాయి పాల్గొన్నారు.

నల్ల నరేందర్ కు సన్మానం

వలిగొండ : ధర్మసమాజ్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ బుధవారం మండలానికి వచ్చిన సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాకేష్ మహారాజ్ ,గోపి,శివ ప్రవీణ్ ,శ్రీకాంత్ ,పరశురాం, కృష్ణ ,అరుణ్ నరేష్ ,ఉపేందర్, నవీన్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

మీసాల గణేశ్‌కు బీఆర్ అంబేడ్కర్ నేషనల్ అవార్డు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన గాయకుడు, కళాకారుడు మీసాల గణేశ్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ అవార్డు లభించింది. న్యూ ఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత బహుజన రచయితల సదస్సులో మీసాల గణేశ్‌కు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎం. సుబ్రమణ్యయన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

వైద్య సిబ్బందికి దుస్తులు పంపిణీ

వలిగొండ : మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జ్యోతి వారి తండ్రి దాసరి నందనం జ్ఞాపకార్థం బుధవారం ఆస్పత్రిలోని సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్, మరియమ్మ, రమేష్, శోభారాణి,సాలమ్మ, సంధ్యారాణి, వినోద, అనిత తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఆర్ చారిటీ ఆధ్వర్యంలో డప్పుల పంపిణీ

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో బీఎస్ఆర్ చారిటీ ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు డప్పులను ఆ సంస్థ చైర్మన్ పంగ సతీష్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా 50 మంది కళాకారులకు 50 డప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం .సోమయ్య, భాస్కర్, రాజు, వీరన్న, సుధాకర్‌రెడ్డి, నవీన్, నరేష్, తిరుపతి, అయిలయ్య పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూరు(ఎం): మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన సైరెడ్డి రాధిక ఇటీవల మండల కేంద్రానికి వస్తుండగా ఫోన్ పోగొట్టుకుంది. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ట్రేస్ చేసి బాధితురాలికి ఫోన్‌ను అందించినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

అన్ని పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలి

భువనగిరిటౌన్ : అన్ని రాజకీయ పారీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చిలకమర్రి గణేష్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో చింతల శంకర్, యాదగిరి, భిక్షపతి, అండాలు, రాములు,చంద్రయ్య, సిల్వేరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా శివ



నియామక పత్రం అందజేస్తున్న నరేశ్

వలిగొండ : యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కుందారపు శివను నియమిస్తూ బుధవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బత్తిని నగేష్ ను, యువజన కాంగ్రెస్ వలిగొండ పట్టణ అధ్యక్షుడిగా లింగ స్వామిలను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు.

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం సెక్రటరీ జనరల్‌గా జహంగీర్

ఆలేరురూరల్ : బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ సెక్రటరీ జనరల్‌గా పటేల్‌గుడెం గ్రామానికి చెందిన బండ జహంగీర్‌ను నియమిస్తూ బుధవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తన నివాసంలో నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు భానుచందర్, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

సుంకిశాల వాసికి డాక్టరేట్



పైళ్ల నవీన్ రెడ్డి

వలిగొండ : మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన పైళ్ల నవీన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. రసాయన శాస్త్రానికి చెందిన స్పెక్ట్రోఫోటోమెట్రిక్ డిటర్మినేషన్ ఆఫ్ డ్రగ్స్ అండ్ ఫార్మాసూటికల్స్ అనే అంశం పై ప్రయోగాత్మక పరిశీలన పూర్తి చేయడంతో ఆయనకు బుధవారం డాక్టరేట్ ప్రదానం చేశారు. నవీన్ రెడ్డి ప్రస్తుతం మేడ్చల్ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నవీన్‌కు డాక్టరేట్ లభించడం పట్ల కుటుంబ సభ్యు లు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.